నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
26 ఫిబ్రవరి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## ఈసారి మెజారిటీ

# చరిత్రలో గుర్తుండిపోవాలి

- గుంటూరు పార్లమెంటును నెంబర్ వన్‌గా నిలబెడతా
- 15 ఏళ్లు వైసీపీ కనుమరుగైపోవాలి
- జగన్ రాజకీయంగా దూరం ఖాయం : టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'భవిష్యత్తు తరాల కోసం భూమిని ఇచ్చిన రైతుకు జగన్ ప్రభుత్వంలో మిగిలింది ఏంటి? లాఠీ దెబ్బలు, అరెస్టులు, పోలీసుల బూటు కాలి తన్నులు తప్ప. ఒక్క జయదేవ్ వెళితే 100 మంది జయదేవ్ లు వస్తారు. ఈసారి మెజారిటీ చరిత్రలో గుర్తుండిపోవాలి. రాబోయే 15 ఏళ్లు వైసీపీ కనుమరుగైపోవాలి. గ్రూపులు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.' అని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తాడికొండ నియోజకవర్గ కేంద్రంలో శనివారం సాయంత్రం జరిగిన పరిచయ కార్యక్రమం లో తాడికొండ నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి శ్రావణ్ కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెమ్మసాని పాల్గొన్నారు. భారీ ర్యాలీగా తరలివచ్చిన పెమ్మసానితో కలిసి తెనాలి శ్రావణ్ కుమార్ తాడికొండ ప్రధాన కోడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అక్కడి నుంచి పరిచయ కార్యక్రమం వేదిక వరకు కార్యకర్తలతో కలిసి పెమ్మసాని కాలినడకన వెళ్లారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతుకు భూమి మీద ఉన్న ప్రేమ మాటల్లో చెప్పలేనిదని, అలాంటి రైతు చంద్రబాబు పిలుపుతో తమ మిగతా 2లో

## జిల్లాలో ప్రశాంతంగా..

# ముగిసిన గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష

**పరీక్షకు 83.31 శాతం హాజరు**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)-గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 54 కేంద్రాల్లో 24,373 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయగా.. 20,304 (83.31 శాతం) మంది పరీక్షకు హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన కోఆర్డినేటింగ్, కస్టోడియన్, రూట్, లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. 2

## ఆటో అన్న అంటే

# అందరివాడు

- అణిచివేతలు లేవు, అపరాధరుసుములు లేవు
- సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- ఆటో డ్రైవర్లతో మంత్రి విడుదల రజిని ఆత్మీయ సమావేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆటో అన్న అంటే అదరివాడని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. పట్టాభిపురంలోని స్వామి థియేటర్ ప్రాంగణం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ నమ్మకానికి మరోపేరు ఆటోడ్రైవర్లేనని తెలిపారు. పిల్లలను పాఠశాలలకు పంపాలన్నా, ఆపద సమయంలో ఆస్పత్రులకు వెళ్లాలన్నా తొలుత గుర్తొచ్చేది ఆటోవాలాలేనని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని చూరగొనే ఏకైక 2లో..

## టీడ్కో గృహాల నిర్మాణ పనులు

### త్వరితగతిన పూర్తి చేయాలి



**ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను**

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో టీడ్కో గృహ సముదాయాల వద్ద జరుగుతున్న మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తిచేసి మార్చి నెల మొదటి వారంలో లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను 2

## ప్రజల కోసమే టీడీపీ-జనసేన పొత్తు



వివరాలు 8లో...

(మొదటిపేజీ తరువాయి)

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష



అదే విధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు.

**పరీక్షా కేంద్రాల సందర్శన**

ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగ్గా.. జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆదివారం విజయవాడలోని వివిధ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, బిషప్ అజరయ్య జూనియర్ కాలేజీ, నలంద డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలిచ్చారు.

## టిడ్కో గృహాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



కాంట్రాక్టర్లకు సూచించారు. టిడ్కో గృహాల వద్ద జరుగుతున్న మౌలిక వసతుల పనులను ఉదయభాను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉదయ భాను మాట్లాడుతూ టిడ్కో గృహాల వద్ద రోడ్లు, డ్రైన్లు, ఎలక్ట్రికల్ వర్క్స్, పైపులైన్లు, పెయింటింగ్ పనులు, వాటర్ స్టోర్ నిర్మాణం తదితర పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే టిడ్కో గృహాల వద్ద పెద్ద పెద్ద బండ రాళ్లు కూడా తొలగించాలని సూచించారు. అన్ని పనులు యుద్ధప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయులుకు ఘన సత్కారం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్తిపాడు నియోజకవర్గం అభ్యర్థిగా బి. రామాంజనేయులు ని ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జనసేన నాయకులు ఆయన కార్యాలయంలో రామాంజనేయులును వేరు వేరుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పత్తిపాడు నియోజకవర్గ పరిశీలకురాలు భీమినేని వందనా దేవి, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇమ్మడి లీలామల్లేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు గంధం సురేష్, పోత్తూరు మాజీ సర్పంచ్ నాగం అంకమ్మరావు పాల్గొన్నారు.

# ఈసారి మెజారిటీ చరిత్రలో గుర్తుండిపోవాలి

(మొదటిపేజీ తరువాయి)




భూములను రాజధాని నిర్మాణం నిమిత్తం ఇచ్చిన గొప్పవాళ్ళని పేర్కొన్నారు. ఒక ఇండస్ట్రీని తీసుకురావాలంటే నీతి, నియమాలతో పనిచేసే వ్యక్తికే ఆ కష్టం తెలుస్తుందని, జగన్ లాంటి అవినీతిపరులకు పరిశ్రమల విలువ తద్వారా యువతకు వచ్చే ఉద్యోగాల విలువ ఏం తెలుస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రాజధాని కోసం పోరాడిన జయదేవ్ లాంటి నాయకున్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో ఈ పార్లమెంటు పరిధిలోని ప్రతి ఒక్క పౌరుడికి తెలిసిందేనని, ఎంపీగా హ్యాట్రిక్ కొట్టే అవకాశం ఉన్నా జయదేవ్ ను వెనక్కు పంపే దాకా ఈ ప్రభుత్వం నిద్ర పోలేదని ఆయన వివరించారు. కానీ, ఒక్క జయదేవ్ పోతే 100 మంది జయదేవ్ లు వస్తారని ఈ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. జయదేవ్ కంటే ఎక్కువ పోరాటం చేయడానికి అయినా సిద్ధమేనని ఈ సందర్భంగా కార్యకర్తలకు పెమ్మసాని భరోసా ఇచ్చారు. వేలకోట్ల అక్రమ సంపాదనలతో వ్యవస్థల్ని జగన్ మేనేజ్ చేయగలిగారే గాని, చంద్రబాబుపై ఒక్క కేసు కూడా నిరూపించలేకపోయారని జగన్ ప్రవర్తనా తీరును ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల సునామీకి జగన్ కొట్టుకుపోవాలని టీడీపీ శ్రేణులను ఉద్దేశించి పెమ్మసాని పిలుపునిచ్చారు. ఏ రైతులనైతే వేధించారో, అదే రైతులు జగన్ కు రాజకీయ సమాధి కట్టబోతున్నారన్నారు. తాను అవినీతి చేయనని, చేయాల్సిన అవసరం కూడా తనకు లేదని, తాను సేవ చేయడానికి వస్తున్నానని తెలిపారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని యువత, రైతు, మహిళలకు ఏమి కావాలో అవన్నీ అందించడానికి చంద్రబాబు, లోకేష్ సమక్షంలో తన విధివిధానాలన్నీ వివరించాకే ప్రజా క్షేత్రంలోకి వచ్చానని తెలిపారు. అలాగే ఆయన మాట్లాడుతూ స్థానికంగా మనలో మనకు ఎన్ని గ్రూపులు అయినా ఉండొచ్చు కానీ, ఇవాళ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని కార్యకర్తలను కోరారు. రాష్ట్ర ప్రయోజనార్థం బాబు పవన్ లోకేష్ల ప్రయత్నం మనలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజధాని నిర్మాణం మరోసారి ఆగకుండా సంపూర్ణంగా పూర్తి కావాలంటే ఈ వైసీపీ రాబోయే పదిహేనేళ్లు కనుమరుగైపోవాలని, అందుకు కార్యకర్తలు నాయకులతో పాటు ప్రజలు కూడా తమ సహకారం అందించాలని విన్నవించారు. 'ఇక భయం లేదని, జగన్ మళ్ళీ రాడని పారిశ్రామికవేత్తలకు తాము ధైర్యం చెప్పి తీసుకురావాలంటే, ఓటర్లుగా మీరు ఇచ్చే ఫలితమే కొండంత ధైర్యం తమకు ముందుకు వెళ్లే స్థైర్యాన్నిస్తుందని ఆయన తెలిపారు. కాగా కార్యక్రమంలో తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ పెమ్మసాని స్థాయికి ఎంపీ పదవి చాలా చిన్నదని, ఆయన చేసే సేవల ముందు, ఆయన ఆలోచనల ముందు ఈ పదవులు ఏమాత్రం లెక్క కాదన్నారు. అధికారికంగా ఇంకా ప్రకటితం కాకపోయినా, తనకున్న స్పష్టత ప్రకారం పెమ్మసాని ఈ పార్లమెంట్ నేనని అభ్యర్థేనని ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో రాజధానికి కేటాయించిన 36 కంపెనీలతోపాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా మళ్లీ వెనక్కు తెచ్చేలా ప్రయత్నించాలని పెమ్మసానిని కోరారు. కార్యక్రమం అనంతరం భారీ గజమాలతో డాక్టర్ పెమసాని, తెనాలి శ్రావణ్ కుమార్ ను కార్యకర్తలు సత్కరించారు.

# ఆటో అన్న అంటే అందరివాడు

(మొదటిపేజీ తరువాయి)

వృత్తి ఆటో డ్రైవర్ వృత్తేనని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను గుర్తించి వారికి మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏటా రూ.10వేలు చొప్పున ఇప్పటివరకు ఏకంగా రూ.50 వేలు అందజేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్లలో పోలీసులు ఏ ఒక్క ఆటో డ్రైవర్ పై కూడా ఎలాంటి కేసులు, ఇతర వేధింపుల ఊసే లేదని వెల్లడించారు. ఇదంతా జగనన్న చలవేనన్నారు. ఆటో డ్రైవర్లకు అన్ని విషయాల్లో తోడుగా, అండగా ఉంటున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని మంత్రి చెప్పారు.

**సమస్యలను పరిష్కరించేలా చర్యలు**

రోడ్లపై సిగ్నల్ క్రాసింగ్ విషయంలో వేస్తున్న అపరాధ రుసుముల విషయంలో కొంత సడలింపు అవసరమని కొంతమంది ఆటో డ్రైవర్లు ఇటీవల తనను కలిశారని, తాను వెంటనే అధికారులను పిలిపించి తగిన విధంగా ఆదేశాలు జారీ చేశానని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల విషయంలో పోలీసులు కఠినంగా ఉండొద్దని కూడా చెప్పానని తెలిపారు. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా సొసైటీ ఏర్పాటుచేసేలా ప్రభుత్వం దృష్టికి తాను తీసుకెళతానని పేర్కొన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆటోవాలాల జీవితాలను మార్చేశాయని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాల లబ్ధి అందుతున్నదని తెలిపారు. ఇలాంటి గొప్ప ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తిచేశారు.

**95 శాతానికిపైగా కుటుంబాలకు ప్రభుత్వ లబ్ధి : ఎమ్మెల్సీ ఏసురత్నం**

ఆటో డ్రైవర్లంతా బడుగు, బలహీన, పేదరిక వర్గాలకు చెందిన వారేనని ఎమ్మెల్సీ ఏసురత్నం తెలిపారు. వీరికి ప్రభుత్వ అండదండలు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. సొంత ఇళ్లు, పిల్లలకు చదువులు అనేవి ఈ రోజుల్లో అసాధ్యమని, కానీ జగన్ మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాల వారందరికీ సొంత ఇళ్లు నిర్మించి ఇస్తున్నారని వెల్లడించారు. పిల్లలకు చదువులు పూర్తి ఉచితంగా చెప్పిస్తున్నారని పేర్కొన్నారు.

**వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

ఈ సందర్భంగా వైఎస్ జగన్ చిత్రపటానికి మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ ఏసురత్నం, మేయర్ కావటి మనోహర్‌నాయుడు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మంత్రి విడదల రజిని స్వయంగా ఆటో నడిపారు. పార్టీ కార్యాలయం నుంచి స్తంభాలగరువు వైఎస్సార్ విగ్రహం మీదుగా తిరిగి పార్టీ ఆఫీసు వరకు ఆటోలతో ర్యాలీ చేపట్టారు. భారీగా తరలివచ్చిన ఆటోలతో ర్యాలీ కిక్కిరిసిపోయింది. ర్యాలీలో మంత్రి స్వయంగా ఆటోను నడపగా... మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ ఏసురత్నం, నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజినేయులు తదితరులు అదే ఆటోలో ఎక్కి కూర్చున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జులు, మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, ఆయా విభాగాల నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ధూళిపాళ్ల అనర్హుడు... ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు మేజర్ న్యూస్ :** 25 ఏళ్లలో ఏ అభివృద్ధి చేయని ధూళిపాళ్ల ఎమ్మెల్యేగా అనర్హుడని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. స్థానిక నిడుబ్రోలు లోని మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు ఇంటి వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్పి నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బొద్దులూరి రంగారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కిలారి మాట్లాడుతూ 25 ఏళ్ల ఎమ్మెల్యేగా చేసిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తాను ఆస్తులు కూడా పెట్టుకున్నాడు గాని పొన్నూరుకు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఆయన దూయబట్టారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐదేళ్లలో చిట్టినేని వెంకట్రావు స్మారక ,లుంబిని పార్కులు, బస్ షెల్టరు ,బస్సు డిపో, రోడ్డు విస్తరణ పనులు చేబ్రోలు బ్రిడ్జి నిర్మాణం రోడ్ల డ్రైవ్ ల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు మంచినీటి సరఫరా చేయటంతో పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో కులం,మతం పార్టీ చూడకుండా అన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేని విధంగా అమలు జరుగుతున్నాయని వాటిని చూసి తిరిగి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో అభివృద్ధి అంటూ జరిగితే ఎమ్మెల్యే చిట్టినేని వెంకటరావు ఆధ్వర్యంలో 100 ఎకరాల చెరువు ఏర్పాటు, ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ అనురాధ కాంప్లెక్స్ ల నిర్మాణాలు అభివృద్ధి చేయటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అసలు నువ్వు వచ్చిన తర్వాత ఇది చేసామని చెప్పుకోవటానికి ఏదీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. తనకు పని చేయాలనే తపన ఉందని ఇప్పటివరకు చేసింది కొంతే ఇంకా చేయాల్సింది చాలా ఉన్నదని తిరిగి ఎన్నికల్లో గెలిపిస్తే పొన్నూరు పట్టణాన్ని గుంటూరు ను మరిపించే విధంగా రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి చేస్తానని కిలారి హామీ ఇచ్చారు. వైయస్సార్ పార్టీ అనేక సంక్షేమ అభివృద్ధి పనులతో క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నదని కార్యకర్తలను ఎన్నికలను సహాయతం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. పొన్నూరులో తాను ఎమ్మెల్యేగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా గెలుపు ఖాయమని 175 కు 175 సీట్లు గెలవడం ద్వారా తిరిగి చరిత్ర సృష్టించబోతున్నారని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జెట్టి శరత్, సాంబశివరావు మూకిరి అనిల, గంగాధర్, ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలు కళ్ళు ఉండి చూడలేని కబోదులు



## ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

**నందిగామ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** కళ్ళు ఉండి చూడలేని కబోధులు తెలుగుదేశం పార్టీ నేతలు అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు మీడియాతో మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో 5 ఏళ్ళు దోచుకోవడం దాచుకోవడం.. అనే నినాదం విధానం తోనే పని చేశారు.మా పాలనలోనే సీఎం రోడ్డును విస్తరించి అభివృద్ధి చేశాం చందర్లపాడు రోడ్డు- రామన్నపేట రోడ్లను విస్తరించి అభివృద్ధి చేస్తున్నాం.. కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించి.. ప్రారంభించబోతున్నాం.100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించి, నిర్మించబోతున్నాం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు - రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, మున్సిపల్ అప్‌గ్రేడేషన్ చేశాం,శివాలయం అభివృద్ధి చేస్తున్నాం,నూతన రథం చేయించాం,2 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించాం అన్నారు.2014 - 2019 వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో నందిగామను కొంతమంది "బాబులు" పరిపాలించారు ఆ బాబుల పరిపాలనంత దోచుకోవడం - దాచుకోవడం కాబట్టే వాళ్లకి నేడు జరుగుతున్న అభివృద్ధి కనబడటం లేదు.ఇప్పటికే 100 సార్లు సవాల్ విసిరాం మేము వసూలు చేశామని అవినీతి చేసామని మా బ్రదర్స్ వలన అన్యాయం జరిగిందని.. ఏ ఒక్కరితో అయినా చెప్పించగలరా అని ప్రశ్నించారు.అని సవాలు చేశాం,టీడిపి నేతలు ఇప్పటికీ నిరూపించలేకపోయారు.ఎంపీ కేశినేని నాని ని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు,ఆయన గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా తెలుగుదేశానికి లేదు.విజయవాడ పార్లమెంటు పరిధిలో 6 గురు టీడీపీ ఎమ్మెల్యే లు ఓడిపోయినా.. ఎంపీ గా ఆయన ప్రజల మద్దతుతో విజయం సాధించారు.విజయవాడ పార్లమెంటు పరిధిలో కేశినేని నాని ఎన్నో ఫ్లైఓవర్లు మంజూరు చేయించి నిర్మించారు,అది ఆయన గొప్పతనం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలను విస్మరిస్తున్న మున్సిపల్ అధికారులు



**నందిగామ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** పట్టణంలో 11వ వార్డులో సమస్యలను పరిష్కరించాలని పట్టణ టీడీపీ అధికార ప్రతినిధి, న్యాయవాది సయ్యద్ రసూల్ ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ గత సంవత్సరం ఏప్రిల్ నెలలో వార్డులోని సమస్యలను పరిష్కరించాలని గత కమిషనర్ కి వినతి పత్రాన్ని ఇచ్చిన, ఆ పత్రం కేవలం చెత్తకుండీకే పరిమితం చేసినటువంటి వ్యక్తి గత కమిషనర్ అన్నారు.వార్డుల్లో లైట్లు వెలగక అలాగే డ్రైనేజీని శుభ్రపరచక, చేతి వాటర్ పంపులు పనిచేయడం లేదని, సరైన టైంలో డ్రైనేజీలను శుభ్రపరచక పోవటం మూలంగా దోమలు దాడులు చేస్తున్నాయి. దాని మూలంగా వార్డులోని ప్రజల యొక్క జీవితాలు దుర్భరమవుతున్నాయి. గత నాలుగున్నర సంవత్సరాలుగా 11వ వార్డు అభివృద్ధి జరగలేనే జరగలేదు. గ్రామ సింహాలు గ్రూపులుగా బయలుదేరి రాత్రివేళ లో వార్డులో ఉన్నటువంటి ప్రజలను గాయపరుస్తున్న అధికారులకు ఉలుకు గాని పలుకు గాని లేదన్నారు.

## మైలవరం ప్రెస్ క్లబ్ (మెయిన్) కమిటీ నూతన అధ్యక్షునిగా వెంకట్రావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం ప్రెస్ క్లబ్ (మెయిన్) కమిటీ నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ యు.వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైలవరం ప్రెస్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం స్థానిక రైతు బజార్ లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించి, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవాధ్యక్షునిగా పి మురళి బాబు, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరి రాజారెడ్డి, ఉపాధ్యక్షునిగా పగడాల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మట్టా రవి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మన్నే శ్రీనివాస్, కోశాధికారిగా వైడిపి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బుద్ధవరపు వెంకట్రావు, వైవి కృష్ణ ప్రసాద్, కోయ శివరామకృష్ణ, బి బాలబాబు, కేవీన్ వీడి ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జి ప్రసాద్ రెడ్డి, ఎంవి సుబ్బారావు, పసుపులేటి చైతన్య,టి చండి నాగప్రసాద్, డొంకెన నాగరాజు పాల్గొన్నారు..

## అయోధ్య దర్శనం ఆనందం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :**అయోధ్యలోని సీతారామ చంద్రుల దర్శనం ఎంతో ఆనందంగా ఉందని పలువురు భక్తులు పేర్కొన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం అనంతరం అవనిగడ్డ మండలం నుండి మోదుమూడి, వేకనూరు, అశ్వరావుపాలెం, అవనిగడ్డ, కోడూరు మండలం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన 80 మంది భక్తులు అయోధ్య తరలివెళ్ళి ఆదివారం శ్రీరామచంద్రుల వారిని దర్శించుకున్నట్లు చరవాణి ద్వారా సమాచారం అందించారు. 250 కి.లో ల గంటను భక్తులు సమర్పించారని కూడా వివరించారు.



## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలోని చిన్న హరిజనవాడలో రాష్ట్ర జల వనరుల శాఖ మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని ఉమామహేశ్వర ఆదేశాలతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రతి మహిళకు వివరించడం జరిగినది. 18సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి మహిళకు ప్రతి నెలా 1500 రూపాయలు. ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు ప్రతి సంవత్సరం 20వేల రూపాయలు పెట్టుబడి సాయం. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి.ఇంటిలో ఎంతమంది ఉంటే పిల్లలు అంతమందికి చదువుకొనుటకు ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని వివరించడం జరిగింది.ఈ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలు నిరుపేదలైనారు తప్ప ఏ వర్గానికి న్యాయం జరగలేదు.పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు పెంచి పేదవాడు పట్టెడు అన్నం తినలేని పరిస్థితికి తీసుకు వచ్చాడు. ఇల్లు కట్టుకుందాం అంటే ఇసుక కొరతను సృష్టించి, ఇసుకను ఇతర రాష్ట్రాల్లో అమ్ముకుంటున్న పరిస్థితి ఈ ప్రభుత్వానిది. సిమెంటు రేట్లు పెరిగాయి సామాన్యుడు ఏది కొనలేని పరిస్థితి.పేదల నడ్డి విరిచిన ఈ జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నామని ప్రతి మహిళా చెబుతున్నారు. మైలవరం నియోజకవర్గం లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దేవినేని ఉమామహేశ్వర రావుని భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా కుర్చీలో కూర్చో పెడతామని ప్రతి మహిళా చెప్పడం జరుగుతుంది.దేవినేని ఉమామహేశ్వర రావు మైలవరం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి వారి గెలుపునకు కారణం అవుతుందని మైలవరం నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు చెబుతున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరగా జన అరణ్యంలోనికి రావాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉపసర్పంచ్ తుంగల మురళిని మాజీ ఉపసర్పంచ్ మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తుంగల మురళి కృష్ణకు ఇటీవల భుజానికి గాయం కాగా, శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మురళి కృష్ణను ఆదివారం మండలి బుద్ధప్రసాద్ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు పరామర్శించి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మాదివాడ రత్నారావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, గాజుల శ్రీనివాసరావు, శీలం అశ్విని కుమార్‌లతో పాటు పలువురు టీడీపీ నేతలు అభిమానులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారి నుండి పోలీసులు రక్షణ కల్పించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తన కుటుంబానికి చెందిన స్థలంలో సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేస్తుండగా అక్రమంగా తనపై దాడి చేసి గాయపరిచిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కూరేటి మహేష్ డిమాండ్ చేశారు. నగరంలోని మాచవరం శివారు వలందపాలెం లో తన నాయనమ్మ కూరేటి వీరారఘువమ్మకు ఆమె తండ్రి ద్వారా సంక్రమించిన భూమికి ఈ నెల 22న సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేస్తుండగా ఉల్లి రామకృష్ణ అనే వ్యక్తి అతని కుమారుడు లోకేష్, పలువురు వ్యక్తులను వెంటపెట్టుకొని వచ్చి దుర్భాషలాడుతూ తన మొహంపై పిడిగుద్దులతో కొట్టడంతో తీవ్ర గాయాలవగా మచిలీపట్నం జిజిహెచ్ లో జాయిన్ అయి ట్రీట్మెంట్ తీసుకొని డిశ్చార్జ్ అయ్యానన్నారు. గాయాలతో ఆసుపత్రిలో చేరగానే ఆసుపత్రి కి పోలీసు వారు వచ్చి స్టేట్మెంట్ నమోదు చేసుకుని చిలకలపూడి పోలీసులకు సమాచారం అందిస్తామన్నారని అక్కడి పోలీసులు తెలిపారన్నారు. తనపై దాడి జరగక ముందే కొంతమంది వ్యక్తులు తమ కుటుంబానికి సంబంధించిన స్థలము ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు అని తెలిసి చిలకలపూడి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన అనంతరం పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు నమోదు జరిగిందేమో అని సిబ్బందిని అడుగగా ఇంకా ఎఫ్ఐఆర్ కట్టలేదని చెప్పారన్నారు. తనపై దాడి చేసిన వారి నుండి తనకు ప్రాణానికి హాని ఉందని వెంటనే పోలీస్ స్టేషన్ లో తాను ఇచ్చిన కంప్లైంట్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తనపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని కూరేటి మహేష్ డిమాండ్ చేశారు.

## 28న మినీ జాబ్ మేళా

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కలిపించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ [APSS-DC] ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కలిపించాలనే దిశగా రాష్ట్ర పభ్రుత్వం ఆధ్వర్యంలో - గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, విజయవాడ, యన్.టి.ర్ జిల్లాలో ది: 28-02-2024 అనగా ఉదయం 09:00 గంటల నుండి మినీ జాబ్ మేళా నిర్వహించబడును. ఈ అవకాశాన్ని ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బిటెక్, ఫార్మసీ, ఐ.టి.ఐ, డిప్లొమా అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలసిందిగా, skilluniverse.apssdc.inలో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని యన్.టి.ర్ జిల్లా - డిస్ట్రిక్ట్ కలెక్టర్, మేజిస్ట్రేట్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ మినీ జాబ్ మేళా లో 04 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ మినీ జాబ్ మేళా కి వచ్చిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయబడును అని యన్.టి.ర్ జిల్లా - డిస్ట్రిక్ట్ కలెక్టర్, మేజిస్ట్రేట్ ఎస్.ఢిల్లీరావు తెలియచేశారు. మరిన్ని వివరముల కోసం 9347779032, 9032633548, 9391254464లో సంప్రదించగలరు.

## బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా పోరు యాత్ర



**నందిగామ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :**నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలో రమణ కాలనీ ఉమా కాలనీ హనుమంతుపాలెం రైతు పేట గాంధీ సెంటర్‌లో ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ రాష్ట్ర వైఫల్యాలను తెలియజేస్తూ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నవ నందిగామ అని చెప్పుకుని నవనిర్మాణ దాతలు నందిగామ పట్టణానికి మంచినీళ్ళ సౌకర్యాన్ని కూడా ఏ ఒక్క ప్రాంతంలో కూడా అందించలేకపోయారని కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా 70 కోట్ల రూపాయలు నిధులు వచ్చినప్పటికీ వాటిని దుర్వినియోగం పరచి కనీస అవసరాలను తీర్చ లేదన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని ప్రజలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని.కేంద్ర ప్రభుత్వం ఒక ఇంటికి రెండు లక్షల 50 వేల రూపాయలు ఇస్తుంటే జగనన్న కాలనీల పేరుతో పనికిరాని స్థలాలు ఇచ్చి ప్రజలకు ఉపయోగ లేకుండా చేశారని ఇసుక ఒక ట్రక్కు ఐదు వేల రూపాయలు పెట్టి పేదలు ఇళ్ల నిర్మాణం చేసుకోలేకపోతున్నారని అన్నారు. వీర్లపాడు మండలం గ్రామాల్లో సెంటర్ సభలను నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య, మండల అధ్యక్షులు సుబ్బారావు,గంటా వెంకట్రావు, గుతా బాలకృష్ణ, దా మకృష్ణకుమారి, మేకల రోజా. కటుకూరి సుందర్రావు. బుర్ర వెంకట్రావు,ముక్కుపాటి నరసింహారావు, రమణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 2 స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించే గ్రూప్-2 వ్రాత పరీక్ష సందర్భంగా పోలీస్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను బందో బస్తు ప్రక్రియను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి స్వయంగా పరిశీలించారు. ఎస్పీ డిఎంఎస్ & ఎస్‌విహెచ్ ఇంజనీరింగ్ కళాశాల, గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేం దుకు, ఎక్కడ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఎక్కడికి అక్కడ పటిష్ట బందోబస్తు చేపట్టారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ, అన్ని సబ్ డివిజన్ల డిఎస్పీలు, పోలీస్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద పరీక్ష పూర్తయ్యేంతవరకు అక్కడే ఉండి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ గ్రూప్-2 వ్రాత పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తును, కట్టుదిట్టమైన ఏర్పాట్లను జిల్లా పోలీసు వారు ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బంది, అభ్యర్థులెవరు సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు మూసి వేయించామని, పరీక్ష పూర్తయ్యేవరకు అధికారులు, సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వహిందన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -2 పరీక్షా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం ఆమె స్థానిక మంగినపూడి రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల సంతకాల రిజిస్టర్లను చూశారు. పరీక్ష రాసే అభ్యర్థులు రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంటు జరిగిందా లేదా అనే అంశాలను పరిశీలించారు. పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఇన్విజిలేటర్లకు సూచించారు. జాయింట్ కలెక్టర్ వెంట బందరు డిఎస్పి ఎండి అబ్దుల్ సుబాన్, తహసీల్దార్ పి.సతీష్, ఎస్ ఐ చాణిక్య ఎస్వీ హెచ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి 11,111 రూపాయలు ం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ఆలయ నిర్మాణానికి చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు యాసం శోభన్ బాబు ఆర్థిక సాయం అందించారు. 3 వ వార్డులోని నిర్మాణం చేపట్టనున్న లక్ష్మీసాయి మందిరం నిర్మాణానికి ఈ నెల 29 వ తేదిన భూమి పూజ చేయనున్న తరుణంలో ఆలయ నిర్వాహణ కమిటీకి ఆదివారం 11,111 రూపాయలు శోభన్ బాబు సొదరి లంకా సుకన్య జ్ఞాపకార్థం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు, చైల్డ్ హుడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బ్రాహ్మణులందరు టీడీపీ, జనసేన అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి



నందిగామ ఫిబ్రవరి 25 మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తంగిరాల సౌమ్యని పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం హర్షణీయమని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నియోజకవర్గ అధ్యక్షురాలు కల్పన నందిరాజు హర్షం వెలిబుచ్చారు. ఆదివారం నాడు తంగిరాల సౌమ్య నివాసం వద్ద రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నందిగామ నియోజకవర్గ అధ్యక్షురాలు కల్పన నందిరాజు, కోర్ కమిటీ సభ్యులు, జిల్లా జనరల్ సెక్రటరీ ప్రకాష్ నందిరాజు, యువజన అధ్యక్షుడు రాజా హనుమంతరావులు జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్బిఎస్ నాయకులు మాట్లాడుతూ వేమూరి ఆనంద్ సూర్య నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థులు విజయం సాధించేలా బ్రాహ్మణులందరూ ఏకతాటిపై నిర్ణయం తీసుకున్నారని, 2014 ఎన్నికల తర్వాత చంద్రబాబు నాయుడు బ్రాహ్మణులకు ఇచ్చిన మాట ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలు పేద బ్రాహ్మణులకు అందేలా చేశారని దానికి ఆనంద్ సూర్య శక్తివంచన లేకుండా కృషి చేశారని రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రస్తుతం కుంటుబడిన బ్రాహ్మణ కార్పొరేషన్ను తిరిగి పునరుద్ధరించి మరలా బ్రాహ్మణులకు సహాయ సహకారాలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శర్మ, కొనిదెన గోపాలకృష్ణమూర్తి, అనురాధ, మేఘన, ధనశ్రీ,వల్లి,జ్యోతి, మాధురి, లావణ్య,కరుణ, వెల్లంకి సాయి రామకృష్ణ,జి.ప్రసాదు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ దివిసీమ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్ళాలని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు అన్నారు. ఆదివారం అవనిగడ్డ 3,6 వార్డులకు చెందిన బ్యాడ్ బాయిస్ గ్రూప్ సభ్యులకు అవనిగడ్డ 3 వ వార్డులోని క్రీడా ప్రాంగణంలో క్రీడా జట్టు నిర్వాహకులు అవనిగడ్డ అయ్యప్ప, సాయిరామ్, శివరామకృష్ణ, సతీష్, కార్తీక్, రాజేష్, సాయి చరణ్, రాయపూడి ఫణి, వంశీ, సాయి మోహన్‌లకు క్రికెట్ కిట్‌ను శ్యామ్ కిషోర్ అందచేసి మాట్లాడారు. నేటి యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడా కిట్లను అందచేయడం జరుగుతుందన్నారు. గత 32 సంవత్సరాలుగా దివిసీమలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ నేను ఉన్నానంటూ దేవాలయం, మసీదు, చర్చిల నిర్మాణాలకు సాయం అందిస్తూ శ్యామ్ కిషోర్ నాయుడు సేవలు అందిస్తున్నారని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రేమాల శ్రీనివాసరావు, తోట నరసింహా నాయుడు, నరేంద్ర, ఆకుల కామేశ్వరరావు, పలువురు పాల్గొన్నారు.

## సత్యనారాయణ వ్రతంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



చందర్లపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఏటూరు గ్రామంలో చల్లగుండ్ల వేణు వివాహ సందర్భంగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఏటూరు గ్రామంలో చల్లగుండ్ల వేణు వివాహం సందర్భంగా ఏర్పాటుచేసిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం...

విజయవాడ, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం (26.02.2024) ఉదయం 10: 00 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.45 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చునని కలెక్టర్ డిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## మాది రైతు పక్షపాతి ప్రభుత్వం



జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డులో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ యార్డ్ పాలకమండలి సభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మాది రైతు పక్షపాతి ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, సభ్యులు కృషి చేయాలని జగ్గయ్యపేట మార్కెట్ యార్డును ఆదర్శ మార్కెట్ యార్డ్ గా తీర్చిదిద్దాలని కోరారు. యాడ్ పాలకమండలి సభ్యులు ఉదయభానుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సభ్యులు రైతులు, అధికారులు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యలపై మానవతా వాదులు దృష్టి సారించాలి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మానవతావాదులందరూ సమాజంలోని పేదలు, దుఃఖార్తుల సమస్యలపై దృష్టి సారించాలని ఐఏఎస్ అకాడమీ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త డివి రావు అన్నారు. మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పరాసుపేట లో జరిగిన కార్యక్రమంలో డివి రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు విద్య ఒక్కటే ఆసరాగా నిలుస్తుందన్నారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పి సాయికృష్ణ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమం లో డివి రావు తో పాటు జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, జిల్లా డైరెక్టర్ ముదిగొండ శాస్త్రి, మచిలీపట్నం శాఖ కార్యదర్శి బాబ్జీ, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం రాధాకృష్ణ మూర్తి, విశ్రాంత ఎం ఈవో కారుమూరి రాజేంద్ర ప్రసాద్, పివి ఫణి కుమార్, కాపవరపు చంద్రశేఖర్, మూర్తి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మట్టా రాధాకృష్ణ మూర్తి, కారుమూరి రాజేంద్ర ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. వాడవాడలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పేద విద్యార్థులను ఆదుకోవాలని వక్తలు పేర్కొన్నారు.

# కష్టపడి పని చేసే వారికి గుర్తింపు

**ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ళ రవిదేవరాజు**

**అభినందించిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి సమాజంలో అసమానతలు తొలగించేందుకు ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా రెండుగులు ముందుకు వేస్తే... అంతరాలు లేని అభివృద్ధికరమైన సంక్షేమ సమాజ ఆవిష్కరణ కోసం ముఖ్య మంత్రి వైయస్ జగన్ నాలుగడుగులు ముందుకేసి పేదల జీవితాల్లో సమూల మార్పులు తెచ్చేందుకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో జరగనున్న ఎన్నికల్లో జగన్ గెలుపు పేదల జీవితాల్లో మలుపుగా ఆయన అభివర్ణించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంచిని కోరుకునే ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలనీ.. మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే విధంగా జగన్‌ను ఆశీర్వదించాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఆళ్ళ రవి దేవరాజు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏటుకూరు బైపాస్ రోడ్డు వద్ద ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్‌పర్సన్ మెట్టు రాజేశ్వరి వెంకటప్పారెడ్డి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పలువురు ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొని రవిరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జెండా భుజాన పెట్టుకుని జగన్ ముఖ్యమంత్రి కావాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేసిన నిస్వార్థ రాజకీయనేతగా ఆళ్ళ రవిరాజును అభినందించారు. ఎంపీటీసీ, ఏటుకూరు వైస్ ప్రెసిడెంట్, ఇన్‌ఛార్జ్ సర్పంచ్, గుంటూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడిగా విశేష అనుభవం గల రవిరాజుకు పదవి రావడం లేటైనప్పటికీ ఆయన పనితీరు మాత్రం లేటెస్టుగా ఉంటుందని స్పష్టం చేశారు. రవిరాజుకు ఈ పదవి వరించడం అంతం కాదనీ.. ఆరంభం మాత్రమేననీ.. ఆయన పేర్కొన్నారు. ఆయన రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న ఆకాంక్షను అప్పిరెడ్డి వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అప్పిరెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలన చేసే దిశగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసి, వాటిని కులం, మతం, ప్రాంతం, రాజకీయాలకు అతీతంగా.. ఆఖరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేయని వారికి సైతం అర్హతే ప్రామాణికంగా లబ్ధి చేకూర్చిన ఘనత వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. బ్రోకర్ల వ్యవస్థకు ఆస్కారం లేకుండా బటన్ నొక్కడం ద్వారా నేరుగా ప్రజల ఖాతాలోకే నిధులు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా కొనియాడారు. సహజంగానే ప్రజల బాగోగులు పట్టని ప్రతిపక్షాలన్నీ కట్టగట్టుకుని ఎలాగైనా అధికారంలోకి వచ్చి ఆయా పథకాలన్నింటినీ కట్టగట్టి అటకెక్కించాలని చూస్తున్నట్లు ఆయన ఆరోపించారు. వారి ఆటలు సాగకుండా ఉండాలంటే.. సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే.. రానున్న ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలవాలనీ... జగనన్న అడుగుజాడల్లో నిరంతరం ప్రజలు, సమాజం గురించి ఆలోచించే మంచి మనిషి, ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ బలసాని కిరణ్ కుమార్‌ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా తిరుగులేని మెజారిటీతో గెలిపించాలనీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి వైయస్ జగన్ పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఎలా అయితే బడుగు, బలహీనుల సంక్షేమం కోసం తపించేవారో సరిగ్గా వైయస్ జగన్ కూడా నిరంతరం అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఆళ్ళ రవి దేవరాజును నియమించినట్లు తెలిపారు. పార్టీ పెట్టిన మొదటి నుంచి కూడా ప్రతి కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తున్న రవిరాజుకు ఈ పదవి దక్కడం సముచితమని తెలిపారు.గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాపులకు మేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని కొనియాడారు. రాజకీయంగా ప్రాముఖ్యత.. చట్టసభలలో సముచిత స్థానం.. పార్టీలో ప్రాధాన్యత కల్పించడంతో పాటు పలు ప్రత్యేక పథకాలతో కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేసినట్లు చెప్పారు. దీనికి పూర్తి భిన్నంగా చంద్రబాబు తన జీవిత కాలమంతా కాపుల అణిచివేతపైనే ప్రధానంగా దృష్టి సారించినట్లు ధ్వజమెత్తారు. అలాంటి చంద్రబాబు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీని వైయస్ జగన్ గత ఎన్నికల్లో చావుదెబ్బ తీస్తే.. మళ్ళీ దానికి జవసత్వాలు అందించేందుకు పవన్ కల్యాణ్ పూనుకోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఇంతా చేస్తే రానున్న ఎన్నికల్లో చంద్రబాబు జనసేనకు ముష్టి ముప్పై సీట్లు కూడా ఇవ్వలేదని ఎగతాళి చేశారు. 24 సీట్లు ఇవ్వడం ద్వారా కాపులను మరోసారి చంద్రబాబు అవహేళన చేశారని ఆరోపించారు. ఈ పరిణామాన్ని, చంద్రబాబు నైజాన్ని కాపులు నిశితంగా గమనించి మేలు చేస్తున్న జగన్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని ఆయన సూచించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందనేందుకు రవిరాజు నియామకమే చక్కటి నిదర్శనమని చెప్పారు. ఛైర్మన్ రవిరాజు, డైరెక్టర్లు దీన్ని అలంకారప్రాయంగా కాక బాధ్యతగా స్వీకరించి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు నిజాయితీగా కృషి చేయాలని కోరారు.ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆళ్ళ రవిదేవరాజు మాట్లాడుతూ, తనకు ఈ పదవి లభించేందుకు ప్రధానంగా కృషి చేసిన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, ప్రత్తిపాడు పార్టీ ఇన్‌ఛార్జ్ బలసాని కిరణ్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు. సభలో శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గుంటూరు రూరల్ మండల ఎంపీపీ ఇంటూరి పద్మా అంజిరెడ్డి, వట్టిచెరుకూరు ఎంపీపీ చిలకా రాజ్యం సుబ్బారావు, జడ్పీటీసీలు తుమ్మల సుబ్బారావు, కల్లూరి అన్నపూర్ణ నాగేశ్వరరావు, భీమినేని వెంకటలక్ష్మి, కార్పొరేటర్లు చల్లా రాజ్యలక్ష్మి, ఏరువ సాంబిరెడ్డి, చల్లావారిపాలెం సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, వట్టిచెరుకూరు మండల కన్వీనర్ నారాయణ, గుంటూరు క్లస్టర్ అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో విప్లవం సృష్టించాం

**పేదలకు మంచి వైద్యం**

**ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేయండి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**పార్టీ వైద్య విభాగంతో ప్రత్యేక సమావేశం**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వైద్య రంగంలో విప్లవం సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. చంద్రమౌళినగర్ ప్రధాన రహదారిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడదల రజిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి వైద్యం పూర్తి ఉచితంగా, అత్యంత వేగంగా, మరింత నాణ్యంగా అందాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్వప్నమని పేర్కొన్నారు. ఆ కలను నెరవేర్చుకునే విధంగా పరిపాలన కొనసాగించారని తెలిపారు. ఏకంగా రూ.17వేల కోట్లతో ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్న ఘతన తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏకంగా 10వేలకుపైగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించామని, కొత్తగా వేలాదిగా యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులను నిర్మించామని చెప్పారు. ఉన్నవాటిని పూర్తి గా ఆధునికీకరించామన్నారు. ఏకంగా 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో 53వేలకుపైగా నియామకాలు చేపట్టిన తొలి ప్రభుత్వంగా తమ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని వెల్లడించారు.

**వైసీపీ ప్రభుత్వం వస్తేనే పదిలంగా ప్రజల ఆరోగ్యం**

మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బలోపేతం, ఆరోగ్య ఆసరా, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, వైఎస్సార్ కంటి వెలుగు... ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు వైద్యాన్ని ఇంటివద్దకు చేర్చిన గొప్ప పరిపాలన జగనన్న వల్లనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి గొప్ప ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని చెప్పారు. వైద్య ఆరోగ్య రంగంలో మనం చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలకు తొలి సాక్షులు వైద్యులేనని తెలిపారు. వైద్యులంతా జగనన్న చేస్తున్న గొప్ప గొప్ప కార్యక్రమాలను ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు మంచి వైద్యం అందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**వైద్య రంగానికి పెద్ద పీట : డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు షేక్**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై. షేక్ మాట్లాడుతూ వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్ద పీట వేశారని వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి సర్వే చేసి, ప్రతి ఇంట్లో ఉన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకుని, పరీక్షలను నిర్వహించి, చికిత్స చేసి, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసిన మనసున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలిపారు. డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులడ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా మంచి వైద్యం అందుతున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డాక్టర్ కోటేశ్వరరావు, గుంటూరు కార్పొరేషన్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ షాషావలి, ఉపాధ్యక్షుడు డాక్టర్ యాస్మిన్, డాక్టర్ కరిష్మా, ప్రియదర్శిని, ఆదిత్య మణి, పార్టీ డాక్టర్స్ విభాగానికి చెందిన పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

# రాయిని శిల్పంగా మార్చగల వడ్డెర

**టీడీపీ యువ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఇంజనీర్లతో పోటీ పడగల నైపుణ్యం వడ్డెరలకు ఉందని టీడీపీ యువ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిర్ లో ఆదివారం ఉదయం జరిగిన వడ్డెర యువగర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ భార్యా-భర్త కష్టపడ్డా ఇల్లు గడవని దుస్థితిలో వడ్డెరలు ఉన్నారని, టీడీపీ పుట్టిన నాటి నుంచి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ఆయన చెప్పారు. వడ్డెరల సమస్యలను బాబు, లోకేష్, పవన్ ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా ప్రయత్నిస్తానని చెప్పారు. వెనుకబడిన వర్గాల వారికి అవకాశాలు రాకపోయినా పట్టుదలతో కృషి చేస్తే ఎంత ఎత్తుకైనా ఎదగ వచ్చని సూచించారు. తాను కూడా ఓ బీద కుటుంబం నుంచి వచ్చిన వాడినేనని చెబుతూ, ఆ సమయంలో తన కృషి, పట్టుదలే తనకు అండగా నిలిచాయని ఈ సందర్భంగా ఆయన పెమ్మసాని గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుంటూరు నగర ప్రెసిడెంట్ డేగల ప్రభాకర్, బిజెపి నాయకులు వల్లూరి జయప్రకాష్ నారాయణ, వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవళ్ల రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడిని ఖండించిన అమరావతి జేఏసీ

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** మీడియాపై వైసీపీ నేతలు కార్యకర్తలు దాడి చేసిన విధానాన్ని అమరావతి జేఏసీ నేతలు తీవ్రంగా ఖండించారు ఆదివారం అమరావతి జేఏసీ నేత గౌరనేని స్వరాజరావు విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉరవకొండలో ఈనాడు ఫోటో జర్నలిస్ట్ సంపత్ పై, అమరావతిలో ఒక కంట్రిబ్యూటర్ పై, రాప్తాడు లో ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణ పై, కర్నూలు ప్రముఖ పత్రిక కార్యాలయం పై జరిగిన దాడులను అమరావతి రాజధాని ఐక్య కార్యాచరణ సమితి తీవ్రంగా ఖండిస్తుంది. అన్నారు రాజ్యాంగ బద్ధ పరిపాలనకు ఒక మూలస్థంభమైన మీడియా పై దాడి అంటే రాజ్యాంగంపై దాడి గానే పరిగణించాలి. అన్నారుఈ విధమైన నియంతృత్వ పోకడలను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించవలసిన అవసరం ఉంది. పార్టీలకు అతీతంగా ప్రజల కొరకు నిరంతరం పోరాడుతున్న జర్నలిస్టులను గౌరవించటం ప్రజాస్వామ్య సమాజానికి తప్పనిసరి. అని వైఫల్యాలను ప్రశ్నించే జర్నలిస్టులపై, రిపోర్టర్ల పై, పత్రికల కార్యాలయాలపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రభుత్వం యొక్క పిరికిపంద చర్య గా అభివర్ణించారు అమరావతి ఉద్యమానికి ప్రపంచ వ్యాప్తంగా మద్దతు చేకూర్చటంలో మీడియా పాత్ర ఎనలేనిది. ఉద్యమకారులపై మహిళలపై ప్రభుత్వం సాగించిన దమన కాండను, వాస్తవాలను ప్రపంచానికి తెలియపరచటానికి జర్నలిస్టులు, రిపోర్టర్లు చేసిన కృషి మరువలేనిది. అటువంటి మీడియా పై దాడిని అమరావతి ప్రాంత ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారు.

### శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన ప్రమాదంపై

## పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**దుగ్గిరాల,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదానికి గురై 35 రోజులు పైబడి అవుతున్నప్పటికీ ఎంక్వైరీ కమిటీ రిపోర్టు రైతన్న లకుఅందించకపోవడం లో అంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.కోల్డ్ స్టోరేజ్ యాజమాని రైతులతో సంప్రదింపులో జరపకపోవడం, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుంటున్నారు. ప్రస్తుతం పసుపు ధర 11,750 రూపాయలు పలుకుచుండగా తలుగుచుండగా ఈ రేట్ ప్రకారం యాజమాన్యం నష్టపోయిన పసుపు రైతులకు నష్టపరిహారం అందించాలని పసుపు రైతుల. నోట వెంట వినిపిస్తోంది. రైతులు అకౌంట్లో ఇన్సూరెన్స్ డబ్బు వ్యత్యాసం ఉన్నప్పటికీ. డబ్బును యజమాని చెల్లించే విధంగా అగ్రిమెంట్ చేయించి ప్రభుత్వం అందించే సహాయం ధరల స్థి రీకరణ నిధి నుండి గాని ప్రకృతి విపత్తుల సహాయ నిధి నిండి గాని రైతులకు సహాయం అందించి రైతన్న లను ఆదుకోవాలని మొరపెట్టుకుంటున్నారు.అయితే కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం మాత్రం రైతులకు ఇన్సూరెన్స్ బాండ్లు రెన్యువల్ చేయలేదంటూ లబోదిబోమంటున్నారు. గత దశాబ్దం పై నుండి కూడా కోల్డ్ స్టోరేజ్ లో కుదువ పెట్టుకున్న రైతులు ఉన్నారని వాళ్ళకి ఆ రైతులకు ఇంతవరకు ఇన్సూరెన్స్ చేశారా లేదా అని యాజమాన్యం తెలపడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు కోల్డ్ స్టోరేజీలో పసుపుతో పాటు అపరాలు కూడా. కుదువ పెట్టుకున్న వారిలో రైతులతో పాటు వ్యాపారస్తులు కూడా ఉన్నారనే వాదన బలంగా వినబడుతుంది ప్రమాదంలో నష్టపోయిన రైతంగమునకు. ఏ విధంగా నష్టపరిహారం అందిస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందుతుందా ?లేదో ! అనే విషయాల లో రైతులు సందిగ్ధంలో పడుతున్నారు. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందని బాహటంగానే రైతులు తదితరులు నోట వినవస్తోంది. ప్రమాదానికి ముందు గా రైతులు పెరిగిన ధరల ప్రకారం అమ్ముకునేందుకు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం వద్దకు వెళ్ళగా లిఫ్ట్. పని చేయడం లేదని లేబరు లేరని తిప్పి పంపడంతో అనవసరంగా చేతికొచ్చిన డబ్బు దగ్ధమైపోయిందంటూ రైతులు లబోదిబో అంటున్నారు. కోల్డ్ స్టోరేజీలో జరిగే అవకతలను బయటపెట్టి తక్షణమే రైతుల లిస్టును ప్రకటించాలని పలువురు. రైతులు కోరుతున్నారు. రైతులు ఎంతో వయ ప్రయాసలకు ఓర్చి తాను ఖండించిన పంటను కోల్డ్ స్టోరేజ్లో నిలువ చేసుకుంటే అది అగ్ని ప్రమాదానికి గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే యాజమాన్యం స్పందించి ఆ లిస్టును ప్రకటించాలని చేయాలని రైతులు పదేపదే కోరుతున్నారు.

## టీడీపీలో చేరిన తోకవారిపాలెం గ్రామస్తులు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం తోకవారిపాలెం గ్రామం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలా శివన్నారాయణ ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి సుమారు 50 కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరాయి. వారికి పత్తిపాడు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధికారి ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, ఇమ్మడి లీల మల్లేశ్వరరావు, తెల్లమేకల రత్తయ్య పాల్గొన్నారు.

# ఆరోగ్యకర వాతావరణంలోనే మాంస విక్రయాలు జరగాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వాతావరణంలోని గుంటూరు నగరంలో ఆరోగ్యకర వాతావరణంలోనే మాంస విక్రయాలు చేపట్టాలని స్టాల్స్ కి నోటీసులు జారీ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని డివిజన్ల వారిగా ఎంహెచ్ఓ(ఎఫ్.ఏ.సి) మధుసూదన్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య అధికారులు షుమారు 256 మాంస విక్రయ స్టాల్స్ కి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని చికెన్, మటన్ తదితర మాంస విక్రయ దుకాణాలు తప్పనిసరిగా స్టాల్ లోను, పరిసర ప్రాంతాల్లో ఆరోగ్యకర వాతావరణం ఉండేలా భాధ్యత తీసుకోవాలన్నారు. మాంసం విక్రయ ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉంటే ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. నిషేదిత క్యారీ బ్యాగ్ లను వినియోగించవద్దని, వ్యర్ధాల సేకరణ చేసే ఏజన్సీకి మాత్రమే వ్యర్ధాలు ఇవ్వాలన్నారు. మాంస వ్యర్ధాలను కాల్వల్లో లేదా రోడ్ల మీద వేస్తే వెంటనే డి&ఓ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం, భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. నగరంలో మాంసం విక్రయించే స్టాల్స్ నగరపాలక సంస్థ నుండి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ప్రజలు కూడా మాంసం కొనుగోలు చేసే స్టాల్స్ శుభ్రంగా లేకుంటే కొనుగోలు చేయవద్దని, లేకుంటే ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని సూచించారు. శానిటరీ డివిజన్ల వారిగా శానిటేషన్ కార్యదర్శులతో కలిసి ఇన్స్పెక్టర్ లు మాంసం విక్రయ స్టాల్స్ కి నోటీసులు ఇవ్వాలని, నోటీసులకు స్పందించని స్టాల్స్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా ముందుగా నేనుంటా



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అంజుమాన్ షాదీఖానాలో ముస్లిం సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ మైనారిటీలలో చైతన్యం తేవటానికి వారి సమస్యలు పట్ల పోరాటాలు చేస్తున ముస్లింల సంక్షేమ సంఘ వారు చేస్తున్న పోరాటం అభినందనీయమని గతంలో మైనార్టీలు వెనకబడిన వారిగా ఉండేవారని ఇప్పుడు ఉన్నత విద్యను అభ్యసించి మేధావులుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా, సమాజంలో సేవలన అందిస్తూ మనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారని మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా నేను ముందుండి పోరాడుతానని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చాక మైనారిటీ లకు అందవలసిన అన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా చేస్తామని తెలియచేసారు.

## సామూహిక చండీపారాయణం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 58వ వార్షిక ప్రతిష్టా మహోత్సవాలు ఆదివారం సామూహిక చండీపారాయణం జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, లక్షకుంకుమార్చన, అష్టావధాన సేవలు నిర్వహించారు. శృంగేరి వేదపండితుల ఆధ్వర్యంలో మహాగణపతి హెూమం, శతచండీయాగాలు జరిగాయి. సువాసినులచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. ప్రముఖ సాహితీవేత్త పురాణం మహేశ్వరశర్మచే వివేకా చూడామని జగద్గురువు వ్యాఖ్యలపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరిప్రసాద్ పర్యవేక్షించారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్.టి.సి. కాలనీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో స్వరరాగసుధ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన భక్తిసంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. కె.వి. సాయిబాబాశర్మ ఆధ్వర్యంలో కృష్ణకుమారి, రాజ్యలక్ష్మి లు తమ గాత్రధారణలో పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై యం. రామకృష్ణ, తబలాపై షణ్ముఖ వాయిద్య సహాకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా సంత్ గురు రవిదాస్ జయంతి వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామంలో భాజపా సీనియర్ నేత కొండముది భగవాన్ దాస్ ఆధ్వర్యంలో సంత్ గురు రవి దాస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భగవాన్ దాస్ మాట్లాడుతూ భారత దేశంలో సమానత్వం కోరిన తొలి సామాజిక వేత్త ఆధ్యాత్మిక యోగి భక్తి ఉద్యమ కాలంలో అగ్ర గణ్యుడు సంత్ రవిదాస్ అని కొనియాడారు. కాశీ రాజు,రాణీ,మీరాభాయ్ శిష్యరికం పొంది తరించారని తెలిపారు మాఘ పూర్ణిమ రవిదాస్ జయంతి జరుపుకుంటారు అని కాశీ లో 11 ఎకరాల విస్థీర్ణంలో 100 కోట్ల ఖర్చుతో నిర్మించ తలపెట్టిన గురు రవి దాస్ ఆలయానికి శంఖుస్థాపన చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు భక్తులు పాల్గొన్నారు..

## గుజ్జనగుండ్లలో శ్రేష్ఠ హాస్పిటల్స్ నూతన ప్రారంభం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పరిసర ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక అన్ని రకాల వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గుంటూరు, జెకెసి కాలేజి రోడ్, డి మార్ట్ ఎదురుగా శ్రేష్ఠ హాస్పిటల్స్ ను ప్రారంభిస్తున్నట్లు శ్రేష్ఠ హాస్పిటల్స్ ఛైర్మన్ డా.లక్ష్మణస్వామి పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఈ ప్రారంభోత్సవానికి గుంటూరు నగరంలో పలువురు ప్రముఖ డాక్టర్లు, రాజకీయ పార్టీ , మెడికల్ మేనేజర్ విజయ్ కుమార్,నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణస్వామి మాట్లాడుతూ అన్ని రకముల వైద్యసేవలు ఒకేచోట అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఇకపై వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా మన శ్రేష్ఠ హాస్పిటల్స్ నందు వైద్య చికిత్సలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రముఖ కార్డియా లజిస్ట్ డా.గొట్టిపాటి నాగార్జున మాట్లాడుతూ గుండె సం బంధిత చికిత్సలు అన్ని అందుబాటులో శ్రేష్ఠ హాస్పిటల్స్ నందు ఉన్నాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్లో ప్రప్రథమంగా జిఇ క్యాథల్యాబ్ అటోరైట్ మిషన్ అందుబాటులో కలదని తెలిపారు. ప్రముఖ రేడియాలజిస్ట్ డా సుస్మిత మాట్లా డుతూ శ్రేష్ఠ హాస్పిటల్‌లో 1.5 టెస్లా, యమ్.ఆర్.ఐ. హెచ్. ఆర్. సి. టి. మొదలగు అన్ని రేడియాలజి స్కానింగ్ మిషన్స్ అందుబాటులో ఉన్న యని తెలిపారు. అంతేగా కుండా అన్ని రకాల రక్తపరీక్షలు అందుబాటులో కలవని తెలిపారు. ఇవే కాకుండా శ్రేష్ఠ హాస్పిటల్స్‌లో న్యూరాలజి, జనర ల్ మెడిసిన్, పల్మనాలజి, ఆర్థోపెడిక్, కార్డియోథొరాసిక్ సర్జరీ, యూరాలజి, ఇయన్టి, జనరల్ సర్జరీ, క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## సీతారాముల కళ్యాణం హరికథాగానం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ అన్నమయ్య అన్నమయ్య కళావేదికపై శ్రీ మద జ్జాదాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ దాస 159వ జయంతి, 79వ వర్ధంతి సందర్భంగా ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం హరికథాగానం వీనులవిందుగా సాగింది. తొలుత ఆలయ కమిటి ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ హరికథా భాగవతారిణి జయంతి సావిత్రి హరికథాగానం ప్రారంభిస్తూ శ్రీ సీతారాముల కళ్యాణ విశేషాలను చక్కగా వివరించారు. వయోలిన్‌పై రవిబాబు, మృదంగంపై నగధరరావు వాయిద్య సహకారం అందించారు. ఉపాధ్యాయుల రాజరాజేశ్వరి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# 40 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం



**గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** వాళ్లంతా 40 ఏళ్ల తర్వాత కలిశారు విద్యార్థి జీవితంలో విడిపోయిన తరువాత ఎక్కడెక్కడో జీవితాలలో వేరే వేరే వృత్తులలో స్థిరపడి ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకున్నారు మండలంలోని కేసరపల్లి గ్రామంలోని జాస్తి చంద్రమౌళి కళ్యాణ మండపంలో ఆదివారం కలసిన మిత్రులందరూ ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని తమ విద్యార్థి జీవితాల్లోని అనుభవాలను సంఘటనలను నెమరు వేసుకున్నారు. 1984 – 85 సంవత్సరంలో గన్నవరం జడ్పీ బాలుర హైస్కూల్లో పదవ తరగతి చదివిన విద్యార్థులు వారు 40 ఏళ్ల తర్వాత అందరం కలవాలని, గడచిన నెల రోజులుగా వీరందరినీ ఒకచోట చేర్చడానికి గన్నవరంలోని ఆనాటి విద్యార్థి మిత్రులు కృషి చేయగా వారంతా ఒక్కచోట కలిశారు. ఆనాడు చదువులు చెప్పిన గురువులను, వారు నేర్పిన విద్యాబుద్ధులను, సంస్కారాన్ని, క్రమశిక్షణను నెమరు వేసుకున్నారు. ఆనాడు గురువులు నేర్పిన విద్యతోనే దేశ విదేశాల్లో స్థిరపడి తమ జీవితాలను మలుచుకున్నామని ఆనందంగా జీవించేందుకు నిర్మాణం చేసుకున్నామని ఆ గురువుల సేవలను జ్ఞాపకం చేసుకున్నారు. ఉదయం వేళ నుండి సాయంత్రం వరకు తాము చదివిన సెక్షన్లు పేర్లు, కుటుంబ నేపథ్యం చెప్పుకుంటూ తమ బిడ్డలు ఏ ఏ రంగాల్లో స్థిరపడ్డారో ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంత గొప్పగా ఆత్మీయ సమ్మేళనం రూపొందించిన మిత్రుల కృషిని కొనియాడుతూ సమ్మేళనంకు కృషిచేసిన మిత్రులను శాలువాలతో, పూలదండలతో సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. మనమందరం వాట్సాప్ గ్రూప్ ద్వారా నిరంతరం అందుబాటులో ఉండడంతో పాటు చదివిన గురువులను పాఠశాలను అదేవిధంగా సమాజానికి అందించాల్సిన సేవలను చర్చిద్దామని నిర్ణయించారు. తమ చదువుల సమయంలో తమను గాడి తప్పకుండా గురువులు ప్రోత్సహించారని పలువురు చమర్చిన కళ్ళతో వారి అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా తమతో పాటు చదువుకుని అకాల మరణం చెందిన 12 మందికి పైగా మిత్రులను జ్ఞాపకం చేసుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆత్మీయ సమ్మేళనం ఆహ్లాదంగా కొనసాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రతి ఏటా కొనసాగాలని తీర్మానించారు, దానికోసం సమయం వేళలు అన్ని నిర్ణయించగా పరస్పరం సహకరించుకుంటూ 1984 85 టెన్త్ క్లాస్ బ్యాచ్ మరింత సేవా దృక్పథంతో ముందుకు నడవాలని ప్రతిజ్ఞ చేశారు.

## నేడు క్విట్ డబ్ల్యు డీఓ డే ర్యాలీ



**గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** నేడు క్విట్ డబ్ల్యు డి ఓ డే ర్యాలీ గన్నవరంలో జరుగుతుందని రైతు సంఘాల నాయకులు తెలిపారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఉమామహేశ్వరరావు, సూరగాని సాంబశివరావు ఆదివారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి సంఘీభావంగా.. క్విట్ డబ్ల్యు డి ఓ నినాదంతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గండవరంలో ట్రాక్టర్ ర్యాలీ, బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం నుంచి ట్రాక్టర్లు, బైకులతో రావడం జరుగుతుందన్నారు. రైతాంగం, కౌలు దారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు ఆంజనేయులు, కాట్రగడ్డ జోషి పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన పాల్ మెయర్‌కు సత్కారం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బెతేల్ థియోలాజికల్ సెమినార్ కెనడా ప్రభుత్వం నుండి డాక్టరేట్ పొందిన పాస్టర్ బొండాడ పాల్ మేయర్‌ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు. ఆదివారం అవనిగడ్డలోని రెండవ వార్డుల గల బెతేల్ చర్చికి మండలి వెళ్ళి పాల్ మేయర్‌ను దుసాలువా, మోమెంటోతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. పాల్ మేయర్ క్రైస్తవ సమాజం ద్వారా దివిసీమ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని పాల్ మేయర్ తండ్రి బొండాడ ఆర్డర్ పాల్ సాంఘీక సంక్షేమ అధికారిగా పనిచేశారని 1977 ఉప్పెన సమయంలో ఉప్పెన చిత్రాలను ఉప్పెన వార్తలను ప్రచార మాధ్యమాలకు చేరవేయడంలో ఎంతో కష్టపడ్డారన్నారు. ఆనాడు దివిసీమను ఆదుకోవడానికి ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు వచ్చాయని, అలా వచ్చిన వారిలో బిల్లిగ్రామ్ వెంట ఉండి ఆయన చేసిన సేవా కార్యక్రమాల్లో ఆర్డర్ పాల్ పాల్గొన్నారన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు దివిసీమ బెతేల్ సంఘం ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిందని, వారి కుమారుడు బొండాడ పాల్ మేయర్‌కు కెనడా ప్రభుత్వం డాక్టరేట్ ఇవ్వడం తనకు ఎంతో ఆనందం కల్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, విజయకృష్ణ గ్యాస్ ఏజన్సీ అధినేత మత్తి శ్రీనివాసరావు, కర్రా సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు, పంచాయితీ మాజీ వార్డు సభ్యులు మోగావత్తు గోపి, దేగల రాఘవ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆత్మీయ కలయికతో వెల్లివిరిసిన ఉత్సాహం



**మొవ్వ, మేజర్ న్యూస్ :** స్థానిక నిడుమోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1996–97 పూర్వ విద్యార్థుల కలయిక నేపథ్యంలో అప్పటి చిన్ననాటి మధుర జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ వేడుకలో పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఉపాధ్యాయులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణను అభినందిస్తూ ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమ నిర్వాహణ బాధ్యతలను పూర్వ విద్యార్థులు ఎన్.శివప్రసాద్ ,వై.మల్లికార్జునరావు, లక్ష్మణరావు, రోజా రాణి తదితరులు చేపట్టారు.

## పేదలందరికి ఇళ్ల స్థలాలు అందించిన ఘనత వంశీకే చెందుతుంది



**గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సహకారంతో ఏర్పాటు చేసిన కరెంట్, మంచి నీటి బోరు, పైపు లైనును గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడంలో ఆనాడు రాజశేఖర్ రెడ్డి, నేడు జగన్మోహన్ రెడ్డి చూపించిన చొరవ అభినందనీయం అని, గ్రామంలో కుల, మత, రాజకీయాలకు సంభంధం లేకుండా పేదలందరికి ఇళ్ల స్థలాలు అందించిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీకి చెందుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన లేఔట్ లో సర్పంచ్ చేతులు మీదుగా శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు దద్దనాల రాంబాబు, పడమట సురేష్, గణపవరపు వెంకయ్య, కాటూరి రాజు, మెండే రమేష్, కటివరపు రవి, పల్లగాని శ్రీనివాసరావు, కావిటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనకళ్ళకి ఎంపీ, మండలికి ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా కొనకళ్ళ నారాయణరావుకు, అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులుగా మండలి బుద్ధప్రసాద్‌లకు సీట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన మత్స్యకార భవనంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కొనకళ్ళ నారాయణరావు, మండలి బుద్ధప్రసాద్‌లు పూర్తి కాలం రాజకీయ నాయకులు కావడంతో పాటు నిబద్ధత కలిగిన నాయకులని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం జిల్లాకి మారుమూల ఉండటంతో పలు కులాలు, రైతుల దీర్ఘ కాలీక సమస్యలు పరిష్కారం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యపై అవగాహన వీరి ఇరువురికి ఎంతో ఉందని మరొక సారి అవకాశం ఇవ్వడం ద్వారా మా సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించినవారు అవుతారని కోరారు.

## నూతన వస్త్ర బహుకరణలో వెంకట కృష్ణ ఆశీసులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గరికిపాటి వారి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో చిన్నారి పూజితను జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ ( క్రిస్టియన్ )ఆశీర్వదించారు. గరికిపాటి మారుతి కుమార్తె పూజిత వల్లి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం ఎ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరుగగా చిన్నారి పూజిత వల్లిని వెంకట కృష్ణ, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జనసేన, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు, యాసం చిట్టిబాబు లతో పాటు ఆయా పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని పూజిత వల్లి ని ఆశీర్వదించారు.

## కరపత్రాలు, డోర్ స్టికర్ల ద్వారా అవగాహన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఎస్.సి మోర్చ జాతీయ పార్టీ ఎస్.సి మోర్చ జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ఆదేశానుసారం బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆదివారం మండల పరిధిలోని వేకనూరులో భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఎస్.సి మోర్చ ఆద్వర్యంలో ఒక్క రోజు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల పంచాయితీలలో బస్తీ సంపర్క్ అభియాన్ (దళిత రచ్చబండ ) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎస్.సి మోర్చ ప్రధాన కార్యదర్శి చాట్రగడ్డ రాజశేఖర్ ఆద్వర్యంలో వైసిపి ప్రభుత్వం ఎస్.సిలకు ఉన్న 26 పథకాలను రద్దు చేసి వారి ఆర్థిక వెనుకబాటుకు కారణం అని వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ న్యాయకత్వంలో రాష్ట్రానికి అందిస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలు, డోర్ స్టికర్ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కో కన్వీనర్‌గా నియామితులైన పంతంకి అభినందనలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీలో పబ్లిసిటీ మెటీరియల్, లిటరేచర్ డిస్ట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్ యొక్క రాష్ట్ర కో కన్వీనర్‌గా నియమితులైన మచిలీపట్నం పార్లమెంట్ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావు కి హార్దిక శుభాకాంక్షలు, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర కార్యదర్శి మట్ట ప్రసాద్ లకు కృష్ణా జిల్లా నాయకులు తోట రంగనాథ రావు చలమల శెట్టి రామకృష్ణ, బోర్ర సాంబశివరావు( రాధా) వేములపల్లి వెంకటరమణ, కంబాల శంకర్ బాబు, అరిసే హరి బాబు, పి పద్మజ నల్లగోపుల అమ్మాజీ తదితరులు ధన్యవాదాలు తెలియజేశారు.

# శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నందిగామ, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ శుక శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ (శివాలయం) అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శంకుస్థాపన చేశారు.సిజిఎఫ్ నిధులు రూ.1.30 కోట్లతో శివాలయంలో 4 ఉప ఆలయాల నిర్మాణం – పవళింపు సేవ, అద్దాల మండపం నిర్మాణం – స్వామివారి ప్రసాదాల తయారీకి వంట షెడ్డు నిర్మాణం – స్ట్రాంగ్ రూమ్ నిర్మాణం – నందీశ్వరుని విగ్రహానికి పై భాగంగా మండపం నిర్మాణం – ఆలయంలో ఫ్లోరింగ్ పనులు – ఆలయానికి రంగులు – విద్యుత్ వైరింగ్ పనులు – జనరేటర్ సౌకర్యం ఏర్పాటు – సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు – ఆలయ ఈవో, చైర్మన్ కార్యాలయ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో నందిగామలో ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాం.. గత పాలకుల పాలనలో శివాలయం అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు.శివాలయం అభివృద్ధికి నందిగామ పట్టణ ప్రముఖులతో నూతన ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం, వంశ పారంపర్య ధర్మకర్త, ఈ ట్రస్ట్ బోర్డు ద్వారా ఆలయ అభివృద్ధికి కృషి చేయడం.. శివాలయ ఆస్తులను పరిరక్షించడం జరుగుతుంది.

మా ప్రభుత్వ పాలనలోనే స్వామివారికి రూ.30 లక్షలతో నూతన రథాన్ని తయారు చేయించే భాగ్యం కలిగింది.. అదేవిధంగా ఎంతో చరిత్ర కలిగిన.. భక్తుల పాలిట కల్పవృక్షంగా విరాజిల్లుతున్న శివాలయాన్ని అభివృద్ధి చేసే భాగ్యం కూడా మాకే కలగటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం అన్నారు. మా హయాంలోనే నందిగామ నియోజకవర్గంలోని 4 మండలాల్లో ఎన్నో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాం,పురాతన దేవాలయాలకు మరమ్మతులు చేయించాం,ధూప దీప నైవేద్యాల కింద నిధుల మంజూరు కృషి చేశాం రానున్న రోజుల్లో నందిగామ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి మరిన్ని నిధుల మంజూరుకు కృషి చేస్తాం అన్నారు.అనంతరం ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి వేదాశ్వీర్వచనాలు ఆలయ పండితులు అందజేశారు.ముందుగా శ్రీ శుక శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసమే టీడీపీ- జనసేన పొత్తు

### గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం



**గన్నవరం, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్.** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమం కోసం, మెజార్టీ ప్రజల కోరిక మేరకు టీడీపీ– జనసేన పార్టీలు రానున్న ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్నాయని గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. టీడీపీ జనసేన పొత్తుకు రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఒక కోటి మూడు లక్షల 33 వేల మంది ప్రజల అభిప్రాయాలు తీసుకొని రెండు పార్టీలు బలమైన అభ్యర్థులను ప్రకటించారన్నారు. ప్రస్తుతం ప్రకటించిన ఉమ్మడి జాబితా లో 23 మంది కొత్త వారికి సీట్లు కేటాయించినట్లు చెప్పారు. 99 సీట్లలో 15 శాతం సీట్లు మహిళలకు ఇచ్చినట్లు తెలిపారు. తమ పార్టీల ఉమ్మడి జాబితాలో విద్యావంతు లకు సీట్లు ఎక్కువ ఇచ్చామని, ఈ జాబితాలో 63 మంది పట్టభద్రులు ఉండగా, ముగ్గురు వైద్యులు, ఒక ఐఏఎస్ అధికారిని అభ్యర్థులుగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం జనసేన ప్రకటించిన జాబితాని చూసి వైసీపీ నాయకులకు వెన్నులో వణుకు మొదలైందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపికి అభ్యర్థులు కరువయ్యారని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దొరక్క వైసీపీ నాయకులు నానాతంటాలు పడుతున్నారని విమర్శలు వర్షం కురిపించారు. వైసీపీ నాయకులకు, మంత్రులకు ఓటమి భయం వెంటాడుతుందని, దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకుందాం అన్న చందంగా తమ అనుయులకు ప్రభుత్వ భూములు దోచిపెడ్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలను తీవ్రంగా అణగదొక్కగా తమ పార్టీ వారికి సముచిత స్థానం కల్పించినట్లు చెప్పారు. తమ పార్టీల ఉమ్మడి అభ్యర్థుల్లో 19 మంది ఎస్సీ ఎస్టీలు స్థానం కల్పించినట్లు ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థులు ఘనవిజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని, ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు.



## పేరంటాళ్ళ అమ్మవారికి సారె సమర్పించిన ధూళిపాళ్ల

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలు వేంచేసి ఉన్న శ్రీ ఉయ్యూరు పేరంటాల అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా పొన్నూరు మాజీ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదివారం అమ్మవారికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన నరేంద్ర కుమార్ కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో గల చిగురుపాటి అంకమ్మ తల్లి 23 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ధూళిపాళ్ల పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.



## టీడీపీ హయాంలోనే దళితులకు సంక్షేమం

**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 25, మేజర్ న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే దళితులకు సంక్షేమం అందిందని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దళితుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితుల ద్రోహి అని శ్రీరామ్ తాతయ్య ఆరోపించారు.జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు కళ్యాణ మండపంలో దళితుల పిలుపు తాతయ్య గెలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కేశినేని చిన్ని, నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సొంగ సంజయ్ వర్మ, పుష్పవిజయకుమార్, దేవతోటి నాగరాజు, జ్యోతి బస్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధికార ప్రతినిధిగా చింతా శివ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా చింతా శివ నియమితులైనారు. నియామక పత్రాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆదివారం తీసుకున్నారు. గుంటూరు మండలం ఓబుల నాయుడుపాలెం గ్రామానికి చెందిన శివ మొదటి నుంచి జనసేన పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. మండలంతో పాటుగా నియోజకవర్గంలోని గ్రామాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఎక్కడ పార్టీ కార్యక్రమం జరిగిన అతను ప్రత్యక్షమవుతూ ఉంటాడు. అతని కుటుంబ సభ్యులు మొదటి నుంచి గ్రామానికి సేవలు అందిస్తూ ఉంటారు. తల్లి దండ్రులు చింత వీర్లంకమ్మ, సుబ్బారావులు ఓబుల నాయుడుపాలెం గ్రామ సర్పంచిగా, ఉప సర్పంచ్ గా ఎనలేని సేవలు అందించారు. ప్రస్తు తం వారి కుమారుడు చింత శివ ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పనిచే యడంతో జనసేన పార్టీ అధినాయకుల దృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యం లో శివకు జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం అధికార ప్రతినిధిగా చోటు కల్పించడం విశేషం. ఈ సందర్భంగా శివ మాట్లా డుతూ నియోజకవర్గంలో జనసేన బలపర్చిన అభ్యర్థి గెలుపుకు తన వంతు కృషి చేస్తాన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను పర్యటించి పార్టీ బలోపేతం చేస్తానని... కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతానని శివ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జనసేన పార్టీ జిల్లా నాయకులకు, ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కృత జ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన విటోపియా



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** వి ఐ టి ఏపీ విశ్వవిద్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న వార్షిక క్రీడల సాంస్కృతిక ఉత్సవాలు నేటితో ముగిశాయి. 2024 వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవంవిటోపియా 2024 వార్షిక క్రీడల, సాంస్కృతిక ఉత్సవం ఆదివారం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విలు విద్యలో అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ ముఖ్య అతిథిగా హాజరై వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విచ్చేసిన వెన్నం జ్యోతి సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు అందరు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదని తెలియచేసారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం అందిస్తున్న సహకారాన్ని వివరించారు అంతేకాకుండా విద్య, పరిశోధన రంగాలలో విఐటి–ఏపి విశ్వ విద్యాలయ ప్రగతి గురించి తెలియచేసారు.సమయ్ రైనా స్టాండప్ కామెడీ అందరిని అలరించింది,, సాయంత్రం జరిగిన ప్రో–షో లో జోనిత గాంధీ బ్యాండ్, సలీమ్, సులేమాన్ బ్యాండ్, డిజె ప్రోగ్రెసివ్ బ్రదర్స్ బ్యాండ్ ల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విఐటి–ఏపి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కోట రెడ్డి, విఐటి–ఏపి విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, విటోపియా కన్వీనర్ డాక్టర్ సుధాకర్ ఇలంగో, విటోపియా స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖాదీర్ పాషా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.